# అశ్లీలత




నేలరంగు వీధుల మీద రంగురంగుల 'స్మితా'కోకచిలుకలు నడుస్తున్నాయి. కాళ్లకు, షికార్లను అతికించుకున్న కుర్తా, పైజామాలు బాగీ ఫేంట్స్, మాక్సీ షర్ట్సు, అదే నేలరంగు వీధుల మీద పూలరేకులు రాలిపోతున్నట్టుగా పరుగెడుతున్నాయి. ట్రాఫిక్ ఐలండ్‌కి అయిదు పదుల అడుగుల ముందు, ఎడం పక్క గోడమీద కావలించుకున్న మగాడి కనురెప్ప మీద కాటుక ధూపం, వెనక ఆడపిల్ల మెడలో గొలుసు అటూ, ఇటూ ఢీకొన్న తెల్లటి చప్పుడు, ముందు మగాడి పసుందు పొందుకై పడేల్మన్న పడీపడని తం—

* * *

ముసలి పోలీస్ కమిషనర్ వర్షంలో మువ్వన్నెజండాలా ఉండుండి ఎగురుతున్నాడు. ఆయన ముఖంలో ఫీలింగ్స్ బట్టి, డి.సీ.పీలు, ఏ.సీ.పీలు హావభావాల్ని అంచక్కగా మారుస్తున్నారు.

'రోడ్లమీద, వీధులనిండా ఎక్కడ చూసినా... సెక్స్... సెక్స్... సి.ఎమ్ గారు ఇంటి నుంచి బయల్దేరి, ఆఫీసుకి చేరేదారిలో ఎక్కడో రోడ్డు పక్క గోడమీద ఏదో పిక్చర్ వాల్ పోస్టరు బ్లోఫిలిమ్ పోస్టర్లా ఉందట. దాన్ని చూసుకుంటూ ఆ డ్రైవర్‌గాడు బ్రేక్ వెయ్యడం మరచిపోయాట్ట. స్పీడ్ బ్రేకర్ని గుద్దేసాట్ట... పర్యవసానం సి.ఎమ్ గారి నుదురు ముందుసీటుకి తగిలి... చిన్న బొడిపె... దానికి నాకొచ్చిన లెటర్ ఇది...'

అని ఎడం చేతి వేపున్న 'ట్రే'లో ఓ బూడిదరంగు కాగితాన్ని తీసి చూపిస్తూ— ఇది లెటరో, సంజాయిషీ ఇవ్వమని మెమోనో తెలీదు... ఎంత సి.ఎమ్ తెలంగాణావాడైతే మాత్రం... శుద్ధ తెలంగాణా మాండలికంలో ఆఫీస్ లెటర్స్ పంపితే ఎలా... అదేకాదు... ఆ మాండలికంలోనే రిప్లయి ఇవ్వాల్ట... ఇదెక్కడి గోలో... నాకేం అర్థం కావడం లేదు.... ఇదిగో చూడండి... ఏదో రిపోర్ట్ కావాలంటూ ఐ.జీ గార్నించి శ్రీకాకుళం మాండలికంలో లెటర్... చూడండి... ఇంకేదో కావాలంటూ డి.ఐ.జీ గారు రాయలసీమ మాండలికంలో ఈ లెటర్ చూడండి... నేనేం భాషావేత్తనా... ఇన్ని మాండలికాల్లో రిప్లయిలివ్వడానికి... మీరే చెప్పండి... ఈ మాండలికాల గోలేంటో... రెణ్ణిముషాలు తలపట్టుకుని—

## దాట్ల నారాయణమూర్తి రాజు

'బైది... బై... అసలు పాయింటు... వీధుల్లో సెక్స్ వాల్ పోస్టర్లు అతిగా పెరిగిపోతున్నాయట... అవ్వుండ గూడదు... రెండోది గోడలన్నీ తెల్లగా ఉండాలి. మీరేం చేస్తారో తెలీదు... ఏపిటీలోళ్లని సెన్సారు వాళ్లనడిగితే... మేమేం చేస్తాం... డిస్ట్రిబ్యూటర్లని అడగండంటారు. ఆ డిస్ట్రిబ్యూటర్లని అడిగితే... మేమేం చేస్తాం... కంపెనీలిచ్చిన పోస్టర్లనే అతికిస్తున్నాం అంటారు. థియేటర్ల వాళ్లనడిగితే... వాళ్లు మన కాళ్లు పట్టుకుంటారు... మీరేం చేస్తారో తెలీదు... కార్పొరేషన్ కమిషనర్‌తోనూ, మేయర్‌తోనూ మాట్లాడాను... వాళ్లూ మనం కలిసి జంటనగరాల్లో వీధులన్నీ ఓ వారం రోజులపాటు ఊడవాల... అర్థమైందా?...'

* *

సన్నని చినుకుల వెన్నెలలో, లోయర్ టాంక్‌బండ్ రోడ్డులో ఒకానొక పెరటి ద్వా

## వీధులనిండా సెక్స్... వీధుల వీపుల మీదా సెక్స్... మాయాబజార్ పోస్టర్‌లో ఘటోత్కచుడి చెవిలో శ్రీకృష్ణుడు చెబుతున్న దేవ రహస్యమూ...?

రంలోంచి ఆంగ్లో ఇండియన్ అమ్మాయి వెనక, సరంజామాతో వెళ్లి 'ఫాస్ట్‌ఫార్వర్డ్' బృందం, పచ్చని దట్టమైన పుచ్చుపువ్వు వర్షం. మోసం, దగా, కుట్ర, 'మాన'వేతిహాసం లోంచి పుట్టిన అపహాస్యానికి అట్టగోడే అడ్డు. ఈ జీవితం నిన్ను క్షమించదు. లిబర్టీ చౌరస్తాలో బుద్ధ విగ్రహం ఆకస్మిక అవతరణ లాంటి అపస్మారక జ్ఞాపకంలో జీవితం బాగంబర పేటలో బతుకమ్మగుంట.

* * *

పోలీస్ కంట్రోల్ రూం ఎదుట మూడు పోలీసు జీపులూ, మూడు కార్పొరేషన్ వారి జీపులూ నిల్చున్నాయి. ఆ జీపుల్లో పోలీసు కార్పొరేషన్ మనుషులే కాకుండా, ఓ పది డ్రమ్ముల్లో సున్నం, ఓ అయిదు డ్రమ్ముల్లో తారూ, ఇంకా రకరకాల సైజుల్లో చీపుర్లూ ఉన్నాయి. అశ్లీలతను రాజధాని నడిమింటి లోంచి వూరు బయటకు తగిలేయడానికి, ఈ కార్యక్రమానికి ఓ ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు ఆధ్వర్యం వహించారు.

* * *

సెక్స్... సెక్స్... సెక్స్...

వీధుల నిండా, వీధుల వీపులమీద సెక్స్... సెక్స్... వీడియో పార్లర్లమీద, నీలం రంగు 'బ్రా'ల మీద చెక్కిన చిక్కని సెక్స్... యూనివర్సిటీ ఆకుపచ్చ లాన్ల మీద.. నైట్‌గౌనుల సెక్స్... నల్లని పరదాల చీకటి ప్రైవేట్ నర్సింగ్‌హోముల్లో తెల్లటి దుబాయి హాయి కసాయి సెక్స్...

మాంగల్యానికి రెండో ముడి సెక్స్. పాడే ఫేవురికార్డర్ లోపల్నుంచి, బిగుస్తున్న కంఠంలో హమేషా నిషా సెక్స్. నిర్నిద్ర తాండవం సెక్స్. బారుల దర్బారుల్లో మూడో పెగ్గు తర్వాత ముచ్చటైన ఎర్రటిరగ్గు లోపల సెక్స్... సెక్స్... ముఖేష్ అగర్వాల్, భానురేఖల ఏనాటి పెళ్లి వార్తో విన్న, పైలా పచ్చీసు కుర్రాడి చేతుల నిండా సెక్స్... సెక్స్...

* * *

వనస్థలిపురానికి వెళ్లేదారిలో రోడ్డు పక్కన విశాలమైన గోడమీద ఓ అందమైన విదేశీ అమ్మాయి చక్కగా కిక్కుగా నిలబడి ఉంది. ఆ సుందరి అంగాంగాలూ, ఆలుపుత్రులున్న అరవై వసంతాల మగాణ్ణి ఎక్కడో గిచ్చి, ఇంకెక్కడో గుచ్చి, రెచ్చిపోయేట్టు చేసి, పిచ్చి, పిచ్చిగా తయారుచేసే పరిస్థితుల్లో అక్కడ పోలీసు జీపులూ, కార్పొరేషన్ వారి టీమూ ఆగాయి. నిలువెత్తు వాలు సొగసుల, వాలుపోస్టరు నిండా తెల్లటి సున్నపు మరకలు నిండాయి. అశ్లీలత నుండి ఆ ప్రాంతం ప్రజలు రక్షింపబడిరి.

* * *

సికింద్రాబాద్‌లో ఆ ప్రాంతం నిండా రంగు రంగుల రకరకాల వాల్‌పోస్టర్లున్నాయి. ఆ పోస్టర్ల నిండా విదేశీ అబ్బాయిలే కన్పిస్తున్నారు. అక్కడాగింది జీపు. 'వెళ్లి, ఆ పోస్టర్ల నిండా రంగులు పూయండి...' ఆజ్ఞాపించాడు ఇన్‌స్పెక్టర్. ఆ ఆజ్ఞ పాలించాల్సిన పోలీసుద్యోగికి అందరూ అబ్బాయిలున్న ఆ బొమ్మమీద ఎందుకు రంగులు పులమాలో అర్థం కాలేదు. అదే ప్రశ్న వేసాడతను.

'నీ బుర్రలో ఏవుంది భాయ్... మట్టిగానీ వుందా.. చూడు... వాల్‌పోస్టరు మీదున్న పోరగాళ్ళేం చేస్తున్నారు...' అడిగాడా ఇన్‌స్పెక్టర్.

'బోర్లా పడుకున్నారు సార్...'

'అవునా... అబ్బాయిలు బోర్లా ఉత్తినే పడుకుంటారా... అందునా... ఫారిన్ పోరళ్లు... కింద అమ్మాయిలుండే ఉంటారు...! అంచేత...'

నోరెళ్ళ బెట్టాడు పోలీసు చిరుద్యోగి.

'నిజమే...'నంటూ నవ్వాడు... ముందుకు కదిలేదు... పనిలో పవంటూ ఆ పక్కనున్న పోస్టరు వేపు చూసాడు. ఆ పక్కన మాయాబజారు పోస్టరుంది. ఆ పోస్టరు మీద ఘటోత్కచుడి పాత్రధారి యస్వీరంగారావు గారి చెవిలో శ్రీకృష్ణపాత్రధారి ఎన్టీ రామారావు గారు ఏదో దేవరహస్యం చెప్తున్న దృశ్యం ఉంది. 'ఆ రహస్యం ఏవై ఉంటుందో? బూతురహస్యం కాదు గదా...' అని అనుకున్న వాడై దానిక్కూడా తారుపూసేసి చిదానందంగా నవ్వాడు ఆ పోలీసు చిరుద్యోగి. జర మంచిగుంది... అన్నట్టుగా రెండో కృష్ణుల్లాటి రెండో ఇన్‌స్పెక్టరూ నవ్వాడు.


* * *

సెక్రటేరియట్ మీద మువ్వన్నెల జండా ఎగురుతోంది. ప్రధాని రాజా వారికి పసుపు కార్పెట్ ఆహ్వానం, ఇటాలియన్స్‌కి బంధుప్రీతి ఎక్కువట. న్యూయార్క్‌లో 'లైవ్‌షో' థియేటర్ల మీద ఇండియా టి.వీలో అందమైన డాక్యుమెంటరీ. 'మన టి.వీ కూడా మెరుగు పడిందండోయ్...' ఆరు వారాలపాటు సాంస్కృతిక పర్యాటన చేసొచ్చిన ఓ బిజినెస్‌మాన్ హేపీ కామెంట్.

'నువ్వు దేశాన్ని ఏమైనా చేసుకో.. నేను మాత్రం ఈ దేశాన్ని నాశనం చేస్తాను...' రాజకీయ టి.వీ భారతంలో ధృతరాష్ట్రుడు దేవీలాల్ అంతరంగిక హర్యానా ప్రాసాదంలో మేకప్ లేని అగ్రసుతుడు చౌతాలాకి హితబోధ.


పాములు పుట్టల్లోనూ, చంద్రస్వాములు పొలిటీషియన్ల డైరీ పుటల్లోనూ ఉంటారు. అందుకేనేమో మేనకాగాంధీ 'మనుషుల్ని నమ్మితే ఏముందిరా, కుక్కల్నీ నక్కల్నీ నమ్మితే మోక్షముందిరా...' అని పోలోలో పాడుకుంటోందట!

* * *



కన్సొలేషన్ బహుమతి పొందిన కార్టూన్

కన్సొలేషన్ బహుమతి పొందిన కార్టూన్



అబిడ్స్ కెళ్ళేదారిలో—

ఓ మాజీ రాజమార్గాని కెళ్ళే అడ్డుదారి విశాలంగా ఉంది. ఆ దారికటూ ఇటూ ఎంచక్కటి ఎత్తయిన గోడలున్నాయి. ఆ గోడల వెనకున్న ప్రాసాదాల్లో అప్పుడెప్పుడో అలనాటి రాచరికపు రమణీమణుల అందాల అరవిందాలు గుబాళించిన పరిమళాలు, ఆ వీధంట వెళ్ళే పాతకాలం పెద్దల హృదయ కవాటాలకు బారీగా తగులుతుంటాయి. ఉత్తి నెదురులోంచి వినిపించిన ఊపిరి గీతాల్లా, అలనాటి అత్తరు మణిదీపాల కనుల జవరాళ్ల పాలసొగసుల ప్రాంగణం నిండా, పావురాళ్ళ గులకరాళ్ల శబ్దజలపాతాలు... వెనక నిన్నటి చరిత్రని, ముందు రేపటి నాగరికతనూ అంటించుకున్న ఆ గోడల మీద వరసగా, వరసగా ఇంగ్లీషు, హిందీ, తెలుగు చిత్రాల గోడ పత్రికలు... వాటి మీద—

అచ్చతెలుగు శృంగార భంగిమలు

అక్కడకు ఏస్టీ సెక్స్ టీములొచ్చి ఆగాయి. ఆ గోడమీద బూతు బొమ్మల్ని చూసి ఇన్‌స్పెక్టర్ గుండెలు గుబగుబలాడి పోయాయి. ఇంత విచ్చలవిడిగా ఏవిటీ సెక్స్...

'నాజాతి ఏమైపోతుంది... నాదేశం ఏమై పోతుంది... అయ్యో... భగవంతుడా' అని అనుకోబోయి అందులో ఏదో అపశబ్దముందని తలచి— 'అయ్యో! దేవుడా! రక్షించునా ప్రజల్ని, 'ఆడ'వాలు పోస్టర్ల నుండి, భోజనాల సమయంలో టి.వీలో కనిపించే నిరోధ్ ప్రకటనల నుండి, భక్తిసినిమాల్లో సైతం కరుణించే సెక్సప్పీల్ ఆడదేవతల నుండి, లక్షల పారితోషికాలకు కనుగవనీ, చనుగవనీ, కటిపటినీ తాకట్టు పెట్టే నటీ శిరోమణుల నుండి, హు సేవ్‌సాగర్‌లో మునిగిపోయిన హే బుద్ధ భగవాన్! పాహి... పాహి... పాహిమాం...! అనుకున్నవాడై — ఎక్కడా అశ్లీలం కన్పించరాదు... రాదుగాక రాదు...' అని జవాన్లను చూసి ఉర్దూలో అరిచాడు.

* * *

పరీక్ష హాల్లో ఓ పదహారేళ్ళ సంగీతాపాటిల్ సజీవ దహనం... ఓ రాజకీయ ప్రముఖుని మనవడు మాయం... ఆంధ్రాలో కూడా కిడ్నాపులు.

'ప్రస్తుతం గర్భవతినైతే చాలా హేపీగా ఉండేదని...' కానీ ఇప్పుడు ప్రయత్నించడం లేదని, పిల్లలకోసం శీతాకాలం వరకూ ఆగాలనుకుంటున్నానని' ప్రపంచ టెన్నిస్‌రాణి క్రిస్‌ఎవర్ట్ తాజా ప్రకటన. దానిని పత్రికలవారు పెద్దక్షరాల్తో ప్రకటన బానే ఉంది. ఏడేళ్ల తర్వాత మళ్లీ బాలమురళీకృష్ణ హైదరాబాద్ త్యాగరాయగాన సభలో గళం విప్పుతున్నారు. మాజీ ముఖ్యమంత్రి రియాక్షన్ ఏమిటో? ప్రపంచ ఫాస్టెస్ట్ ఉమెన్, బ్యూటీ క్వీన్ ఫ్లోరెన్స్ గ్రిఫిత్ జాయనీర్ తల్లి అవుతోంది. శుభం. పిల్లనికన్నా మళ్లీ ఒలింపిక్స్‌లో పాల్గొంటానని చెప్పింది... ఇతి వార్తః

* * *

ఆదేదో డిటర్జెంట్ సోప్ ప్రకటన లోలా...

## మాంగల్యానికి రెండో ముడి సెక్స్, పాడే టేప్ రికార్డర్

## లోపల్నుంచి బిగుస్తున్న కంఠంలో హమేషా నిషా సెక్స్...

## అయితే ఈ సెక్స్ నిజంగా ఫిక్సయింది ఎక్కడ?...

తెలుపు రాక్షసుడికి దూరంగా పారిపోతున్న మురికి క్రిముల్లా తెల్లటి వెల్లకి వాలుపోస్టర్ల మీద అశ్లీలత ముందుకి జరిగిపోతుంది. గోడల నిండా తెల్లటి సున్నం, నల్లటి తారూ, ఆయా ఆడబొమ్మల తీవ్రతను బట్టి దర్శనమిస్తున్నాయి.

అక్కడ ఓ రెండు గంటల సేపు పోలీసు జవాన్లు, కార్పొరేషన్ ఉద్యోగులు అతికష్టమ్మీద బూతుబొమ్మల్లో బూతుని తీసేడానికి కృషి చేశారు. ఇప్పుడా గోడమీద బొమ్మల్ని ఎవరు ఏ కోణాన్నించి చూసినా ఉద్రేకం చెందరు. ముఖాలు, కాళ్లూ చేతుల్తో ఆ బొమ్మలు వికృతకంగా ఉన్నాయి.

అప్పటికి ఆ కార్యక్రమం పూర్తయింది. ఇన్‌స్పెక్టర్లు సంతృప్తి చెందారు. జవాన్లూ, కార్పొరేషన్ సిబ్బంది ఆనందించారు. ఆ రోడ్డుకి ఎడమవేపున్న ఇరానీ రెస్టారెంటు నుంచి సదరు సిబ్బందికి 'ఫ్రీ'గా ఛాయ్ లొచ్చాయి. తాగి, హాయిగా ఊపిరి పీల్చుకుని, ఎవరి బ్రాండ్ సిగరెట్లు వాళ్లు కాల్చుకున్నాక—

'ఓ.కె... బస్... జీపులెక్కండి...' ఇన్‌స్పెక్టర్లు ఆజ్ఞాపించిన మీదట సిబ్బంది జీపులెక్కారు. డ్రైవర్లు జీపులు 'స్టార్ట్' చేశారు. సరిగ్గా అదే సమయంలో— విశాలమైన ఆ గోడ చివర.. మురికి కుండీ పక్కన అంత వరకూ పాతగుడ్డలు కప్పుకుని పడుకున్న ఓ మానవాకారం పక్కకు ఒత్తిగిలి, ఆవలించి ఒక్కసారి లేచింది. ఆ ఆకారానికి పాతికేళ్ల వయసుంటుంది. ఈ పాతికేళ్ల వయసులో లేతతనం, ఆడదనం ఎప్పుడో చచ్చిపోయింది. కలలు కాలిపోయిన ఆ పిచ్చి వయసు దిగంబరంగా... నగ్నంగా... అమాయకంగా... ఉంది. ఆ పాతికేళ్ల వయసు ఒక్కసారి నిలబడింది. అప్పుడా వయసు ఆ వెనకున్న వాలుపోస్టర్ల లోంచి జారిపోయిన బొమ్మలా ఉంది. మొదట— జీపులేని ఓ కానిస్టేబుల్ ఆ ఆడబొమ్మ వేపు చూసాడు. ఆవిడ ఎత్తైన గుండెల వేపు చూసాడు. ఆచ్ఛాదన లేని శరీరం వేపు చూసాడు. ఆ తర్వాత— ఆ నగ్న శరీరాన్ని ఆ ఒక్క చూపులే కాదు, అక్కడి అధికారులు, మిగతా సిబ్బంది చూపులు కూడా చూసాయి. ఆ నగ్నపు వయసు మూలమూలల్నీ ఆ చూపులు, ఆకలిగా చూస్తున్నాయి. సీతాకోక చిలుకలాంటి యౌవనాన్ని నడిరోడ్డు మీద నిలబెట్టిన ఆ పేదపిల్ల వంటినిండా కామపు కనుల గొంగళీపురుగులు పాకుతున్నాయి. జవాను చేయి అలవాటుగా పక్కన మున్నపు డబ్బాలో ఉన్న చీపురువేపు వెళ్లింది. ●